# ప్లాస్టిక్ రహిత పుట్టపర్తిగా మారుద్దాం: ఎమ్మెల్యే సింధూర రెడ్డి

**అనంతపురం సెప్టెంబర్ 04 నవభూమి:** పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా మారుద్దామని పుట్టపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్ ను ఎమ్మెల్యేగా ఆవిష్కరించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పట్టణంలో ఫ్లెక్సీలు కూడా నిషేధించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లు , ప్లాస్టిక్ బాటిల్లు విక్రయాలు పూర్తిగా నిషేధించేలా ప్రజల్లో మున్సిపల్ అధికారులు చైతన్యం తీసుకురావాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గిస్తూ వాటిని పూర్తిగా నిషేధించేలా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి జనపనార సంచులు , బట్ట బ్యాగులు ప్రత్యేకంగా వాడితే ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇకపై పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ , ఫ్లెక్సీలు వాడకం పూర్తిగా నిషేధించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు.




# రాష్ట్ర గ్రంథాలయ స్టేట్ డైరెక్టర్‌గా ముమ్మడి సక్కు కుమారి



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి :** దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు. దెందులూరు మాజీ జెడ్పిటిసి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముమ్మడి చింతయ్య యాదవ్ సతీమణి ముమ్మడి సక్కుకుమారిని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ గా ప్రభుత్వ నియమించింది. సందర్భంగా తమకు రాష్ట్ర డైరెక్టర్ కేటాయించిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎంపీ పట్టా మహేష్ కుమార్ కు ఉమ్మడి సక్కు కుమారి ,చింతయ్య దంపతులు బోకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు కూటమి సభ్యులు సక్కు కుమారి కి శుభాకాంక్షలు తెలిపారు.

# రజక సంఘం జిల్లా నాయకుడు గోవాడ చంటి సేవలు మరువలేనిది

## రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కట్లయ్య



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి:** ఏలూరు జిల్లాతో పాటు దెందులూరు మండలంలో కొవ్వలి గ్రామంలో రజకుల అభివృద్ధి సంక్షేమానికి విశేషమైన కృషిచేసిన స్వర్గీయ గోవాడ చంటి సేవలు రజకులు ఎప్పటికీ మరువలేరని రజక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు కట్లయ్య అన్నారు. గురువారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో స్వర్గీయ కొవ్వలి గ్రామ పూర్వ రజక సంఘం అధ్యక్షులు గోవాడ సత్యనారాయణ అలియాస్ చంటి సంతాప సభను నిర్వహించారు ఈ సందర్భంగా పలువు రజక సంఘం నాయకులు చంటి చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకుడు గుళ్లపూడి వెంకటేశ్వరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గోపన్నపాలెంలో స్వామి వారి ఊరేగింపు



**దెందులూరు .సెప్టెంబర్ 4 నవభూమి:** గోపన్నపాలెం లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గురువారం గణనాధుని స్వామివారి పూజలు చేసి అన్ని ప్రధాన వీధుల్లోఊరేగింపు నిర్వహించారు. వీధి వీధిన స్వామివారికి భక్తులు ఎదురేల్లి పూజలు చేసి పూజ సామాగ్రిని అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకుల ద్వారా స్వీకరించారు.అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు. గోపన్నపాలెం గ్రామంలో వినాయక చవిత నిమజ్జనం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చీమకుర్తిలో వృధాశ్రమాన్ని సందర్శించిన ఎంఐఎం పార్టీ నాయకులు



**చీమకుర్తి, సెప్టెంబరు 4 (నవ భూమి):** ప్రకాశం జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎస్కే మక్బూల్ అలి గురువారం చీమకుర్తిలోని అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ వృద్ధాశ్రమాన్ని ఆయన స్నేహితుడు డాక్టర్ ఖాదర్ భాషా స్థాపించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ భాషా, తన మిత్రుడు మక్బూల్ అలిని శాలువాతో సత్కరించారు. వృద్ధాశ్రమ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని మక్బూల్ అలి అన్నారు. ఆశ్రమం లోని సేవలను అభినందిస్తూ, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తరించాల్సిన అవసరం ఉందని మక్బూల్ అలీ పేర్కొన్నారు.

# వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేయాలి

## రాష్ట్ర కార్యదర్శికి ఎమ్మెల్సీ అరుణ్ సూచన



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి :** వైఎస్ఆర్సిపి బలోపేతం అభివృద్ధికి సమన్వయంతో కూడిన సేవలు అందించాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అరుణ్ అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఇటీవల వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన నిట్టా గంగరాజు దెందులూరు జడ్పిటిసి నిట్టాలీలా నవకాంతం కలిశారు. పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలక బాధ్యతలు అప్పజెప్పిన మాదిరిగానే రాష్ట్ర కార్యదర్శిగా పార్టీకి మేలు జరిగేలా కృషి చేయాలని ఇరువురికి ఎమ్మెల్సీ సూచించి అభినందించారు.

## యూరియా కొరత కేవలం ప్రభుత్వంపై

# బురదజల్లే ప్రయత్నంలో బాగంగానే వైసీపీ దుష్ప్రచారమే

- అమడగూరు మండలంలో పర్యటించిన సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి
- రైతులు కోరిన వెంటనే యూరియా ఎరువులు సరఫరా

**అనంతపురం సెప్టెంబర్ 04 నవభూమి:** రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం చీకిరోళ్ళపల్లిలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పెద్దక బయారెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఇటీవల మృతి చెందిన సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన బయా రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులకు అవసరమైనంత యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకే వైసిపి నాయకులు యూరియా కొరత అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రైతులు కోరిన వెంటనే వారికి అవసరం మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా ఎరువులు స్థానికంగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు . వర్షాకాలంలో అక్కడక్కడ వరి సాగు విస్తీర్ణం పెరిగిందని అయినప్పటికీ ప్రభుత్వం రైతులకు కావాల్సినంత యూరియా ఎరువులను సరఫరా చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ఎక్కడైనా ఎరువులు కొరత ఉన్నట్లు మా దృష్టికి లేదా స్థానిక వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిరోజు రైతులకు కావాల్సిన యూరియా ఎరువులు సరఫరా అవుతున్నాయని ఎక్కడ సమస్య లేదని ,ఒకవేళ ఒకటి రెండు చోట్ల అలాంటి సమస్య ఉన్నట్లయితే వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. యూరియా ఎరువులను ఎక్కడైనా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే సంబంధిత వ్యవసాయఅధికారులు , సిబ్బంది,సంబంధిత వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. గురువారం





బుక్కపట్నం మండలం గూనిపల్లి లో కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా రైతులకు 140 బస్తాల ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. జిల్లాకు ఈరోజు పది టన్నులు వరకు యూరియా ఎరువులు వచ్చాయని అదేవిధంగా శుక్రవారం మరో 12 టన్నులు యూరియా ఎరువులు జిల్లాకి రానున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. యూరియా ఎరువులు లేవనీ రైతులెవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రైతాంగానికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు అమడ గూరు మండల టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ,యువ నాయకుడు శ్యామ్ బాబు, శివారెడ్డి, టిడిపి మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప బోడెప్ప నాగేంద్ర కుమార్ రెడ్డి, కుమార్ రెడ్డి, రామకృష్ణ, భాస్కర్ ఆకులపల్లి రామచంద్ర రెడ్డి ,రఘువీరారెడ్డి ,రాధిక ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**అనంతపురం,సెప్టెంబర్ 04 నవభూమి:** అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగంలో జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు అధ్యక్షతన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రామ్ కింద అనంతపురం పుట్టపర్తి జిల్లాలలోని మలేరియా సబ్ యూనిట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సీజనల్ వ్యాధులపైన గ్రామాలలో పర్యటించి వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. అలాగే ఉమ్మడి జిల్లా అంతట అన్ని గ్రామాలలో వైద్యా ఆరోగ్య శాఖ సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రగులుతున్నందున ఈ తరుణంలో దోమకాటు వలన సంభవించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా తదితర వ్యాధులు ప్రబలకుండా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో హెల్త్ అసిస్టెంట్లు పర్యటించి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు మరియు మండల పరిషత్ అధికారులకు ఈవోఆర్డి, గ్రామ సచివాలయం సిబ్బందికి, గ్రామపంచాయతీ అధికారులకు మున్సిపల్ శాఖ అధికారులకు గ్రామాలలో ఆరోగ్య సమస్యలు వ్యాధుల పరంగా వివరిస్తూ పారిశుద్ధ్య పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వారితో మమేకమై ముక్కుమ్మడిగా అధికారులందరూ సంఘటితంగా వ్యాధులు రాకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాలలో పలుచోట్ల గతంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి హెల్త్ అసిస్టెంట్లకు సీజనల్ వ్యాధుల పరిరక్షణ నిమిత్తమై శిక్షణ కార్యక్రమంలో భాగంగా మలేరియా డెంగ్యూ తదితర వ్యాధి నివారణ చర్యలు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు గురించి శిక్షణ కార్యక్రమాలు వారికి నిర్వహించి, వ్యాధి లక్షణాలను, ముందు జాగ్రత్త చర్యలను గూర్చి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు , మున్సిపల్ శాఖ అధికారులు తెలియజేసిన పలు సూచనలు, సలహాలను సమావేశంలో సిబ్బందికి ఉమ్మడి జిల్లా మలేరియా నివారణాధికారి తెలియజేశారు. అలాగే ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే సిబ్బంది నిర్వహించేటప్పుడు ఐదు జ్వరం కేసుల కంటే ఎక్కువ ఉంటే సంబంధిత అధికారులు వెంటనే తమ దృష్టికి తెచ్చి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీహెచ్వోలు గిరిధర్ రెడ్డి, బత్తుల కోదండరామిరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, మునాఫ్, తిరుపాలయ్య, మద్దయ్య, ప్రభాకర్, శమీ ఉల్లా, రామకృష్ణ, శ్రీనివాసరావు, జయరాం నాయక్, దేవలాల్ నాయక్, శివయ్య, గోపి నాయక్, రామాంజనేయులు, లక్ష్మీ నాయక్, హెల్త్ సూపర్వైజర్లు లోకేశ్వర్ రెడ్డి, మధు, శ్రీధర్, నూర్ భాషా, మహబూబ్ బాషా, రమేష్, శశిధర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# తక్కువ నీటితో అధిక లాభాలను ఇచ్చే పంటలను సాగు చేయండి

**అనంతపురం సెప్టెంబర్ 04 నవభూమి:** తక్కువ నీటితో అధిక లాభాలను ఇచ్చే పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.గురువారం బుక్కపట్నం మండలం గూనిపల్లి, కొత్తచెరువు మండలం కేశాపురం, సోమందేపల్లి మండలాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ పిఎసిఎస్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి యూరియా స్టాక్ లభ్యతను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో వరిసాగుకు అధిక నీటి అవసరం ఉండటంతో, తక్కువ నీటితో అధిక లాభాలను ఇచ్చే పంటల సాగుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిరుధాన్యాల సాగు, పండ్ల తోటల ఏర్పాటు ద్వారా రైతులు తక్కువ ఖర్చుతోనే మంచి లాభాలను పొందవచ్చని తెలిపారు.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. దీంతో భూమి సారవంతంగా మారుతుందని , పంటల నాణ్యతతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మంచిదని కలెక్టర్ వివరించారు.వరి పంట నుండి ఇతర పంటలకు ప్రాధాన్యత ను ఇచ్చి పంటలను వేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలను తప్పక పాటించాలని అన్నారు. ఏ పంటకు ఎంత మోతాదు యూరియాను వాడవాల్సివుందో అంతే యూరియాను వాడాలన్నారు. ఎక్కువ యూరియా



వాడకం వల్ల పంట, భూసారం తగ్గిపోతుందన్నారు. యూరియా పంపిణీలో రైతులకు టోకెన్ పద్దతి ద్వారా సమయం తెలిపి పంపిణీ చేయాలని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆయన ప్రోత్సహించారు. వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకునే దిశగా ముందడుగు వేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ , డిసిఓ కృష్ణా నాయక్, వ్యవసాయ శాఖ అధికారి నటరాజ, తహసీల్దార్ నరసింహులు, సీఈవో ఆంజనేయులు, తదితర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

**పర్చూరు, సెప్టెంబర్ 4 (నవభూమి):** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుతో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. గత వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన స్కీములు కనీస మరమ్మత్తులు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో మొత్తం 49 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని వీటిలో ఏపీ ఎస్ ఐ డి సి ఆధ్వర్యంలో 37, ప్రైవేట్ గా 12 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 48,373 ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. గతంలో ఈ స్కీముల ద్వారా నిర్విరామంగా మీరు అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత ఐదేళ్లు ఈ స్కీములను పట్టించుకున్న నాథుడు లేడని, స్కీములు అన్ని శిథిలావస్థకు చేరి పని చేయడం లేదని సాగునీరు లేక రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత నిధులతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన స్కీముల పునరుద్ధరణకు అంచనాలు రూపొందించినట్లు వెల్లడించారు. పర్చూరు నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధుల మంజూరు చేసి వేలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే ఏలూరి మంత్రిని కోరారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల సమస్యను వెల్లడించినట్లు దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. మొత్తం 49 స్కీముల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ప్రధానంగా స్కీములకు ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, పంప్‌సెట్లు, పైప్‌లైన్లు, ఎలక్ట్రికల్ సామాగ్రి దెబ్బతిన్న తక్షణమే మరమ్మత్తులు అవసరమని చెప్పారు. ఈ పనులు చేపడితే ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రైతులు,కౌలు రైతులు లబ్ధిపొందుతారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. దీనికి మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారు.



# శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి.** :దేశంలో స్వార్థం లేని ఒకే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడని కుల,మృతి,వర్గ,ప్రాంతాలకు అతీతంగా విద్యార్థుల అందరి అభివృద్ధి సంక్షేమానికి ఎదుగుదలకు నిరంతరం పనిచేసేవాడే ఉపాధ్యాయులని అత్యంత నాణ్యత, క్రమశిక్షణతో ఏలూరు నగరంలోని శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ యాజమాన్యం ముందుకు దూసుకు వెళ్తుందని శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజ్ అధినేత నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు. గురువారం ఏలూరులోని కోట దిబ్బ సమీపంలో అగ్రహారం లో ఉన్న శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జి చంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ సుభాష్ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ ఆదిత్య డిగ్రీ కాలేజీ యాజమాన్యం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పలువురు సీనియర్ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యావస్థలో చేసిన సేవలను కొని ఆడారు. విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యవసర చికిత్స కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5.40 లక్షల మంజూరు



**మార్టూరు,సెప్టెంబర్ 4 (నవభూమి):** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అత్యవసర చికిత్స కోసం మొత్తం రూ.5,40,000 మంజూరు చేశారు.లబ్ధిదారులు వివరాలు. నూతలపాడు గ్రామానికి చెందిన షేక్ పీర్దోస్ రూ.2,50,000, మార్టూరు గ్రామానికి చెందిన షేక్ మోమున రూ.1,50,000, నాగులపాలెం గ్రామానికి చెందిన కొల్లా సురేష్ బాబు రూ.1,40,000 లబ్ధిదారులకు చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు అందజేశారు.

# ఏలూరి కృషితో కొత్త పైప్‌లైన్‌లు రూ.43 లక్షలతో ఇంటింటికీ నీరు




**అనంతవరం, సెప్టెంబర్ 4 (నవభూమి):** అనంతవరం గ్రామంలో నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కానున్నది. గ్రామంలోని 40 ఏళ్ల క్రితం వేసిన సిమెంటు పైప్‌లైన్‌లు పాడైపోవడంతో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి, జల్ జీవన్ మిషన్ నిధుల నుండి రూ.43 లక్షలు కేటాయించారు.ఈ నిధులతో పాడైపోయిన పైప్‌లైన్‌ల స్థానంలో కొత్త పైప్‌లైన్ నిర్మాణం, అలాగే రెండు చోట్ల కొత్త పంప్ హౌస్‌ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమైంది. పనులు పూర్తయితే ఎగువ ప్రాంతాలు సహా గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందనుంది. గ్రామస్థులు తమ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రొఫెసర్ లాల్ అహమ్మద్ మహమ్మద్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడు పురస్కారం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల వ్యవసాయ కళాశాలలో జెనెటిక్స్ , ప్లాంట్ బ్రీడింగ్ విభాగ అధిపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ లాల్ అహమ్మద్ మహమ్మద్ కు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును ప్రకటించింది. బోధన పరిశోధన, పరిపాలన విభాగాలలో గత 19 సంవత్సరాలుగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ లాల్ అహమ్మద్ మహమ్మద్ ఇప్పటివరకు 19 మంది ఎంఎస్సీ , నలుగురు పి.హెచ్.డి పరిశోధకులకు అడ్వైజరి కమిటీ సభ్యుడిగా సహకరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయము నుంచి మెరిటోరియస్ టీచర్ అవార్డును పొందారు. అధ్యాపకుడిగా ఆయన నైపుణ్యాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ జార్జియాలో వృత్తి శిక్షణను పొందడమే కాకుండా అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాలలో స్టడీ విజిట్ చేసిన ఘనతను పొందారు. స్టూడెంట్ యాక్టివిటీస్ ఇన్చార్జిగా, అకాడమిక్ మ్యాటర్స్ ఇన్చార్జిగా అదనపు వార్డెన్ గా, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసరుగా, ప్లేస్మెంట్ ఆఫీసర్ గాను ఎస్సీ ఎస్టీ ఓబీసీ మరియు మైనారిటీ కోచింగ్ సెల్ ఇన్చార్జిగాను పలు , కీలకమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. అనేక జాతీయ సెమినార్లను శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. పలు వ్యవసాయ పత్రికలకు ఎడిటర్ గా బాధ్యతలు నిర్వహించడమే కాక 200 పరిశోధనా పత్రాలను జాతీయ అంతర్జాతీయ పత్రికలకు సమర్పించారు. రైతు సేవా కార్యక్రమాలకు నిత్యం అందుబాటులో ఉండే డా. లాల్ అహ్మద్ మహమ్మద్ కు ఈ పురస్కారం లభించడం పట్ల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రసూన రాణి, బోధన మరియు బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు

## నవాబ్ జాకీర్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**అనంతపురం సెప్టెంబర్04 నవభూమి:**జాతీయ మానవ హక్కుల నాయకులు నవాబ్ జాకీర్ హుస్సేన్ గురువారం అనంతపురం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ దాదా గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. జాకీర్ హుస్సేన్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాదా గాంధీ మాట్లాడుతూ భారత దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అయినది దేశంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని భారతదేశంలో బిజెపి పార్టీ ఒక మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా భారతదేశంలో మైనార్టీలపై బిజెపి ప్రభుత్వంలో దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు పెరిగి పోయాయని అన్నారు. దేశంలో ఈవీఎంలతో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తోందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల వాసు రాయల్ , బీసీ సెల్ ప్రెసిడెంట్ రామంజి, ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్మాస్ వలి, నరేష్ ఎనుముల, వై ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన శ్రీలక్ష్మి గణనాథుని నిమజ్జనం సంబరాలు



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి :** ఏలూరు స్థానిక 49వ డివిజన్ తంగెళ్ళమూడి,లక్ష్మీ నగర్ నందు శ్రీ లక్ష్మి గణపతి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని మేళ తాళాలతో విఘ్నేశ్వరుని నామస్మరణతో నగర పురవీధులలో పాదయాత్రగా వెళ్లి ఘనంగా స్వామివారిని సాగనంపారు.ఏడవ తేదీన అఖండ అన్న సమారాధన జరుగుతుందని ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు పాల్గొని తమకు కలిగిన ధన రూపేనా,వస్తు రూపేనా కమిటీ సభ్యులకు అందజేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ప్రొఫెసర్ కె. జయలలితకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల వ్యవసాయ కళాశాలలో క్రాప్ ఫిజియాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ గాను, విభాగ అధిపతిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ కే. జయలలితను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు వరించింది. రెండు దశాబ్దాల పాటు బోధనలోనూ, ఆరున్నర సంవత్సరాలుగా పరిశోధనలోను అత్యుత్తమ బాధ్యతలు నిర్వహిస్తున్న కే. జయలలిత జే ఆర్ ఎఫ్ ఎస్ ఆర్ ఎఫ్ – ఐ సి ఏ ఆర్ శిక్షణ తరగతులను నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ సెమినార్లు, వర్క్ షాపులు, సదస్సులు అనేకం నిర్వహించారు. పదిమంది ఎం ఎస్ సి, ఆరుగురు పీ.హెచ్.డి. స్కాలర్లకు గైడ్ గా , వ్యవహరించారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 100 పరిశోధనా పత్రాలను వివిధ పత్రికలకు సమర్పించారు.బాలికల హాస్టల్ కు వార్డెన్ గాను, అకాడమిక్ విభాగానికి ఇన్చార్జిగాను వ్యవహరించారు. వ్యవసాయ సాంకేతిక సదస్సులు, ఎగ్జిబిషన్ల నిర్వహణలో పాలుపంచుకున్నారు. గ్రామ దత్తత కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు సేవలు అందించారు. డాక్టర్ కే జయలలితకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు రావడం పట్ల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి, బోధన మరియు బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## సుగాలి ప్రీతి కేసు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### డాక్టర్ గుదే రాజారావు



**బాపట్ల - నవభూమి :** సుగాలి ప్రీతి కేసులోని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారం లేనప్పుడు ఈ కేసులో తామేమీ చేయలేమని చెప్పి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రీతి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది పద్ధతి కాదని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రివెన్సీ యాక్ట్ ప్రకారం ఏ ప్రభుత్వమైనా బాధితులకు నష్టపరిహారం అందించాలి కానీ చట్ట వ్యతిరేకమైన మాటలు మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు మానుకోవాలని బహుజన సమాజ్ పార్టీ హెచ్చరిస్తుంది.

## కలెక్టర్‌తో ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ భేటీ



**బాపట్ల - నవభూమి :** సూర్యలంకలో ఈ నెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లను సమీక్షించడానికి ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ గురువారం జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళితో భేటీ అయ్యారు. మూడు రోజుల కార్యక్రమాలపై సమీక్ష చేశారు. ఫెస్టివల్ విజయవంతంగా నిర్వహించడానికి పూర్తి సహకారం అందిస్తామని బాలాజీ తెలిపారు. బాపట్ల జిల్లాను మంచి టూరిజం హాబ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

## పెరుగుగూడెంలో ఎరువులు గోడౌన్ పరిశీలించిన జిల్లా ఎస్పీ, విజిలెన్స్ డిఎస్పి

**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి :** జిల్లాలో రైతులుకి అవసరమైన యూరియా,ఎరువులు కొరతలేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ భాషా అన్నారు. గురువారం దెందులూరు మండలం సీతంపేట సొసైటీ బ్యాంక్ పరిధిలోని పెరుగుగూడెం బ్రాంచ్ కార్యాలయ గోడౌన్ లో యూరియా ఎరువుల నిలవలను జిల్లా పోలీసు ఎస్పి కే శివ ప్రతాప్ కిషోర్, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు విలేజ్ ఎస్సై నాగరాజు, దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు తో కలిసి పరిశీలించారు. సీతంపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు యలమర్తి శ్రీనుబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులతోపాటు ఎరువులు సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు రైతులుకి అవసరమైన యూరియాను దెందులూరు మండలానికి మరో వంద మెట్రిక్ టన్నుల ను త్వరలో సరపర చేస్తామని అధికారులు తెలిపారు



# 108 అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం

◆ నిండు ప్రాణం బలి ◆ వెంటనే స్పందించిన కడప జిల్లా నాగరాజు ◆ డాక్టర్లను విచారిస్తున్న నాగరాజు





**కాశినాయన సెప్టెంబర్ 04(నవభూమి):** కాశినాయన మండలం నరసాపురం గ్రామానికి చెందిన బారగజ్జి మహబూబ్ పీరా (23) సం " అనే యువకుడుడికి గురువారం తెల్లవారు జామున ఆయాసంతో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబసభ్యులు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడం తో అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యంగా మాట్లాడారని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఎంతసేపటికి అంబులెన్స్ రాకపోవడంతో సొంత వాహనంలో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లే లోపే మహబూబ్ పీరా మార్గమద్యములోనే మృతి చెందాడని డాక్టర్ లు నిర్ధారించారు..మార్గమద్యములో అతడికి ఆక్సిజన్ అందించి ఉంటే బ్రతికేవాడని వైద్యులు తెలిపారు. మా బిడ్డ మృతి చెందడానికి కారణం అంబులెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం. వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వారిని నియమించింది ప్రజల సేవ కోసమే అయితే ఆరోగ్యం బాగాలేదని ఫోన్ చేసిన నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో పాటు మాకు లెటర్ కావాలని వారు అన్నారని కుటుంబసభ్యులు తెలిపారు. ప్రమాదంలో ఆదుకోలేని అంబులెన్సులు మాకెందుని తల్లిదండ్రులు రోదిస్తూ తెలిపారు. అంతేకాకుండా నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఉన్న వారు కూడా స్పందించలేదన్నారు. మా బిడ్డ మృతికి అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది కారణం అని అన్నారు. కాబట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేయాలని వారు చెబుతున్నారు. మాకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై వెంటనే స్పందించి కడప నుంచి డిఎంహెచ్వో నాగరాజు డాక్టర్లను విచారించి తగు న్యాయం చేస్తానని తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పోరుమామిళ్ల గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లే ముందు ఆర్ఎంపీ డాక్టర్ సుధాకర్ దగ్గరికి వెళ్లి వైద్యం చేయించుకుని పోరుమామిళ్ళకు వెళ్లారు ఆర్ఎంపీ డాక్టర్ సుధాకర్ పైన కూడా విచారణ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.అంతేకాకుండా మండలంలోని ప్రతి సచివాలయంలో ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు , ప్రతిరోజు సచివాలయానికి పోయి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని డీఎంహెచ్వో నాగరాజు తెలిపారు. విచారణ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ , డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ పుష్ప, హెల్త్ ఇన్స్పెక్టర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి

# సహాయ సహకారాలు అందించాలి

◆ రాయల్ మెరైన్ నుండి 45 లక్షల రూపాయలు ఎమ్మెల్యే వేగేశన విరాళం ◆ జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల - నవభూమి :** బాపట్ల, జిల్లా లో బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించ డానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆక్వా పరిశ్రమ ల యాజమాన్యాన్ని కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సూర్యలంకలో బీచ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడానికి ఆక్వా పరిశ్రమల యాజ మాన్యాలతో అధికారులతో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సూర్యలంక బీచ్ ను గోవాబీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఆయన చెప్పారు. సూర్యలంక లో ఈనెల 26,27,28 తేదీలలో మూడు రోజులు పాటు బీచ్ ఫెస్టివల్ నిర్వహించ డానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ లో పర్యాటకులకు అనుకూలంగా అన్ని హంగులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బీచ్ ఫెస్టివల్ లో వాలీబాల్ పోటీలు, కబడ్డీ పోటీలను, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా సూర్యలంక బీచ్ లో రామపురం బీచ్ లో మూడు రోజుల పాటు సాంస్కృతి కార్యక్రమా లు ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలందరూ జిల్లాలోని ప్రజలందరూ సంతోషంగా కుటుంబ సమేతంగా బీచ్ ఫెస్టివల్ కు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ ఫెస్టివల్స్ కు వచ్చే వారిని నిరాశ పరచకుండా తృప్తికరంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్లలో బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తారని ఆయన తెలియ జేశారు. సూర్యలంకలో మూడు రోజులు పాటు బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి ఆక్వా పరిశ్రమ యాజమానులు ప్రాసెసింగ్ యూనిట్ల యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల సూర్యలంక బీచ్ ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 97 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు ఇప్పటికే 50 కోట్ల మేర పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ఆయన చెప్పారు. సూర్యలంక బీచ్‌ను గోవా బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఇప్పటికే బాపట్లలో 200 రిసార్టు ఆరు స్టార్ హెూటల్స్ ఉన్నాయని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి రాయల్ మెరైన్స్ సంస్థ నుండి, ఆక్వా పరిశ్రమ నుండి 45 లక్షల రూపాయలు నిధులను ఇస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు. ఆక్వా పరిశ్రమల యజమానులు ప్రొసెసింగ్ పరిశ్రమల యజమానులు బీచ్ ఫెస్టివల్స్ కు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి అధికారి ప్రభాకర్, మత్స్యశాఖ జేడీ నాయక్, జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆక్వా పరిశ్రమల యజ మానులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమా నులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రాధిక ఎంపిక



**కాశినాయన సెప్టెంబర్ 04 (నవభూమి):**కడపజిల్లా,కాశినాయనమండలం రెడ్డి కొట్టాల ఎస్.టి కాలనీ ప్రాథమిక పాఠశాల నందు ఎస్జీటీగా పనిచేస్తున్న ఎన్. రాధిక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు గతంలో చిట్వేలు , కలసపాడు, కాశినాయన మండలాలలో పనిచేశారు. 2005 వ సంవత్సరం లో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయినిగా ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టిన ఈమె ఇప్పటి వరకు పనిచేసిన ప్రతి పాఠశాలలోను తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు.విద్యార్థులను ఆటపాటలతో బడివైపు ఆకర్షించి, ప్రేమతో బోధన చేసి, కథలతో నైతిక విలువలు నేర్పి- ఆనందకరమైన, ఆహ్లాదకరమైన తరగతిగది వాతావరణాన్ని సృష్టించి భావి తరాలను తీర్చిదిద్దే విశిష్టమైన సేవాయజ్ఞంలో తల్లిదండ్రులు, గ్రామస్థుల సంపూర్ణ సహకారాన్ని పొందడంలో సఫలీకృతులయ్యారు. అనేక సందర్భాలలో అధికారులు, తల్లిదండ్రుల మన్ననలను పొందారు.పాఠశాలల విలీనం లాంటి క్లిష్ట సమయంలో నరసాపురం ప్రాథమిక పాఠశాల ఫౌండేషనల్ పాఠశాలగా మారి కేవలం 1, 2 తరగతులతో మూసివేతకు చేరువలో వున్నపుడు విద్యార్థుల సంఖ్యను 5 నుండి 23 కు పెంచి, పాఠశాల ఉనికిని కాపాడడంలో ఎనలేని కృషి చేశారు. అంకిత భావంతో, వినూత్న బోధనా పద్ధతులతో, డిజిటల్ ఉపకరణాల సమర్థ వినియోగంతో విద్యార్థుల్లో మంచి ప్రమాణాలను సాధించి తల్లిదండ్రుల విశ్వాసాన్ని, ప్రభుత్వ బడి పట్ల వున్న నమ్మకాన్ని రెట్టింపు చేశారు. తదుపరి సంవత్సరం కూడా అదే ఒరవడిని కొనసాగించి నమోదును కాపాడుకుంటూ పాఠశాల తిరిగి మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారడానికి శాయశక్తులా కృషిచేశారు.ప్రస్తుతం పనిచేస్తున్న రెడ్డికొట్టాల ఎస్.టి కాలనీ ప్రాథకమిక పాఠశాలలో కూడా అడవి బిడ్డలైన యానాది పిల్లలను బడివైపు మరల్చడానికి, పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడానికి ఎంతగానో కషిచేస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించడం, సమరూప దుస్తులు కుట్టించడం లాంటి కార్యక్రమాలను చేస్తూ తల్లిదండ్రులకు నిరంతరం అందుబాటులో వుంటూ అడవిబిడ్డలను ప్రేమతో అక్కున చేర్చుకొని, వారిలో అక్షర జ్ఞానం పెంపొందించడానికి నిస్వార్థంగా, అంకిత భావంతో పనిచేస్తున్నారు. ఇలాంటి నిజాయితీగా కష్టపడే, వృత్తే దైవంగా నమ్మి అంకితభావంతో పనిచేసే గురువుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం నిజమైన గురుపూజోత్సవ కానుకగా పలువురు అభివర్ణిస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీ కడపలో జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారుల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును నెమళ్ళదిన్నె రాధిక అందుకోబోతున్నారు.

### ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ ఆర్గనైజర్ సెక్రెటరీ పివిఐ రాజు

# మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సందర్శన

**కాశినాయన సెప్టెంబర్ 04 (నవభూమి):** కలసపాడు మండలం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను గురువారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న. సెక్రటరీ ఫణిరావు ఆదేశానుసారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పి వి ఐ రాజు ఆర్గనైజేషన్ సెక్రెటరీ హాస్పిటల్ సందర్శించడం జరిగినది. హాస్పిటల్లో డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ .ఎం పి హెచ్ ఎ రామతీర్థం అందరినీ కలవడం జరిగినది. వాతావరణము మార్పులు కారణంగా విపరీతమైన వర్షాలు వల్ల ఎక్కడ నీరు అక్కడ నిల్వ ఉండటం వలన విష జ్వరాలు సోకి చాలామంది హాస్పిటల్ పాలవుతున్నారు .ప్రైవేట్ హాస్పిటల్లో ఇదే అదునుగా చూసుకొని ప్రజల నుండి తీవ్రంగా దోచుకుంటున్నారు. కాబట్టి గవర్నమెంట్ హాస్పిటల్ నందు అన్ని రకాలుగా మందులు ఉంచి. ప్రభుత్వ ఆసుపత్రుల గురించి అవగాహన కూడా ప్రజలకు తెలియజేయాలని కోరడమైనది. ప్రజలకు సత్వరమే చికిత్స చేయడానికి డాక్టర్స్ కూడా అందుబాటులో ఉండాలని గ్రామ గ్రామానకు 104 లో వెళ్లి తగిన సూచనలు వ్యాధిగ్రస్తులకు తగిన మెడిసిన్ ఇచ్చి అంటురోగాలు అంటకుండా తగిన జాగ్రత్తలు ప్రజలకు చెప్పవలసిందిగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పి వి ఐ రాజు , వారి టీం సభ్యులు ఐ ప్రభుదాస్ పి ప్రసాద్ గారు ఎస్ సుధాకర్ పాల్గొన్నారు



## తాగునీరు 'హర్ ఘర్ జల్' పథకం పనులు వేగవంతం చేయాలి

### ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్





**బాపట్ల - నవభూమి :** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన 'హర్ ఘర్ జల్ జీవన్ మిషన్' పనులను వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జీ. గంగాధర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జల జీవన్ మిషన్ పథకం అమలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు అందించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా, గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో అధికారులు చురుకుగా పని చేయాలని ఆయన సూచించారు. అలాగే, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడం, గ్రామస్థాయి సమస్యలను తక్షణమే పరిష్కరించడం, ప్రజలతో సమన్వయం సాధించడం ద్వారా పథకం విజయానికి కృషి చేయాలని ఆయన హితబోధన ఇచ్చారు. అనంతరం, 2028 మార్చి నాటికి ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా అందించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, డి ఆర్ డి ఏ పిడి శ్రీనివాస్, డిపివో ప్రభాకర్, ఎల్ సి డి ఎస్ పిడి రాధా మాధవి, డ్వామా పిడి విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## చిలకపాడులో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**మర్రిపాడు-నవభూమిన్యూస్:** మర్రిపాడు మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లాలోని డైట్ పల్లిపాడు కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి. రమేష్ మరియు మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య ధనలక్ష్మి పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు సమాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి కేశవ కుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులతో పాటు పూర్వ విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విధానాన్ని వివరించడంతో ఆ ప్రసంగాలు విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా సాగాయి. అనంతరం ముఖ్య అతిథులైన రమేష్ మరియు విద్యాశాఖ అధికారులకు సన్మానం చేయడం జరిగింది. దీంతోపాటుగా మెమొంటోళ్లను కూడా అందజేశారు. గురువుల యొక్క ప్రాధాన్యత తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింప చేశాయి. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## బాపట్ల - పెద పులుగువారి పాలెంకు ఆర్టీసీ బస్సు నడిచినా?



**బాపట్ల - నవభూమి :** బాపట్ల నుంచి పెద పులుగువారిపాలెం కు ఆర్టీసీ బస్సు గత కరోనా వరకు నడిచింది. అనంతరం తిరిగి మరలా ప్రారంభం కాలేదు. ఈ రూట్ లో కర్లపాలెం, చింతాయపాలెం, గణపవరం, కట్టావాద మీదగా పెద పులుగువారిపాలెం వెళుతుంది. దాని వలన విద్యార్థులకు, వివిధ రకాల పనుల మీద బాపట్ల బ్యాచ్ వారికి ఎంతో ఉపయోగ పడుతుందని. ఇప్పటికైనా చింతాయ పాలెం, గణపవరం, కట్టావాద పెద పులుగువారిపాలెం గ్రామాల ప్రజలు స్పందించి అధికారులు, శాసన సభ్యులు వారిని కలిసి మాట్లాడితే మేలు జరుగుతుంది. సామాన్యులకు ఉపయోగం ఉంటుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా ఆ విధంగా ఆలోచించి సానుకూలంగా స్పందించాలి అని ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా గణేష్ గ్రామోత్సవంలు

**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 4:** ఆత్మకూరు నియోజకవర్గంలోని అనుమసముద్రంపేట, సంగం అనంతసాగరం ఆత్మకూరు రూరల్ మండలంలలో గణేష్ నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. సంగం మండల కేంద్రంతోపాటు ఏఎస్ పేట మండలం చిరమణ చందలూరుపాడు గ్రామంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 11వ రోజు గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని గత 11 రోజులుగా గ్రామంలోని తూర్పు వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు వారం స్వామివారిని ప్రత్యేక వాహనంలో ప్రతిష్టింపజేసి అలంకరణ చేశారు. అనంతరం మహిళల కోలాటం, యువకుల నృత్యాలు మధ్య గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కుని తీర్చుకున్నారు. అనంతరం నిమజ్జనం చేశారు.



# నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
05 । సెప్టెంబర్ । 2025


## ఆర్థిక సంఘం నిధులొచ్చాయ్!

**ఒంగోలు నవభూమి:-** గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల య్యాయి. దీంతో అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. గత కొంత కాలంగా పంచాయతీల్లో ని?ధులు లేకపోవడంతో చిన్న పని చేపట్టాలన్నా కష్టతరంగా మారింది. పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు 2024-25 సంవత్సరానికి సంబంధించి రెండో విడత 15వ ఆర్థిక సంఘం ని?ధులు రూ.1,120 కోట్లను విడుదల చేసింది. వీటిని పంచాయతీ, జిల్లా మండల పరిషత్ ఖాతాలకు నేరుగా జమ చేసింది. ఈ నిధులను ఏఏ అవసరాలకు వినియోగించాలో స్పష్టంగా పేర్కొంది.వేగవంతం కానున్న అభివృద్ధి పనులు జిల్లావ్యాప్తంగా 729 గ్రామపంచాయతీల ఖాతాల్లో రూ.41.98 కోట్లు జమయ్యాయి. అందులో 50శాతం నిధులను తాగునీటికి, పారిశుధ్యంకు వినియోగించాలి. మిగిలిన 50శాతం నిధులను వివిధ రకాల అభివృద్ధి పనులకు వినియోగించుకునేందుకు ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఇప్పటికే స్వచ్ఛంధ్రలో భాగంగా పారిశుధ్యంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నెలలో ఒక శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో గ్రామ పంచాయతీల్లో పలురకాల అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. ప్రస్తుతం విడుదల చేసిన నిధులను ఒక్కో పంచాయతీకి స్థాయిని బట్టి రూ.80వేల నుంచి రూ.10 లక్షల వరకు నగదు జమ కానుంది.




## గణపతి మండపాలు ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున పూజలు నిర్వహించటం శుభసూచకం



**బాపట్ల - నవభూమి :** గణేష్ చతుర్థి సందర్భంగా గణపతి మండపాలు ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున పూజలు నిర్వహించటం శుభసూచకం - అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ . బాపట్ల మున్సిపాలిటీ లోని అక్బర్ పేట లో విజయ్ గణపతి యూత్ కమిటీ వాళ్లు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన విన్నకోట సురేష్ .ఈ సందర్భంగా సురేష్ గారు మాట్లాడుతూ.ఈ విధంగా అందరూ కలిసికట్టుగా ఏకమై గణేష్ మండపాలు ఏర్పాటు చేసి పూజలు చేయడం శుభ సూచికమని, ఈ రోజుల్లో యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలై జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఈ విధంగా భక్తి మార్గంలో నడుస్తూ కలిసికట్టుగా సమాజంలో దైవభక్తిని పెంపొందిస్తూ, అన్న సమారాధన కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మహేష్, కంచర్లపల్లి నరేంద్ర,గుంజి గోపి,ఉప్పు దుర్గా ప్రసాద్,దుల్లిపూడి నరేష్,నక్కల వంశీ,బత్తుల వెంకటేష్,బత్తుల శ్రీకాంత్,తిమ్మన దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి. :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చింతలపూడి నియోజకవర్గ అసెంబ్లీ ముఖ్య నాయకులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళగిరిలో గురువారం చింతలపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు కొక్కిరిగడ్డ జయరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి ఇప్పటివరకు పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించానని తనకు ప్రభుత్వంలో నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించాలని జయరాజు లోకేష్ ను కోరారు

## మెగా డీఎస్సీ 2025లో మాజీ సైనికులకు కేటాయించిన ఖాళీలను అర్హులైన మాజీ సైనికులతో నింపాలి






**బాపట్ల - నవభూమి :** మెగా డి ఎస్ సి 2025 లో మాజీ సైనికులకు కేటాయించిన ఖాళీలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలతో సరిపడా అర్హత కలిగిన మాజీ సైనికులతో పూర్తి చేయాలి అని తద్వారా విద్యావంతులైన అర్హత కలిగిన మాజీ సైనికులకు న్యాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కమిషనర్ కి మంగళగిరి లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకులు

**మాడుగుల సెప్టెంబర్ 5 నవభూమి:** మండలం లోని కొణాం గ్రామం లో చీడికాడ పోలీసులు వాహనాలు తనికి చేస్తుండగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులు పట్టుబడ్డారు.గంజాయి తరలిస్తున్న ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకున్నట్లు చీడికాడ ఎస్ఐ బి.సతీష్ తెలిపారు.ఇద్దరు యువకులు విశాఖ కు చెందిన గోగాడ హరి సంపత్ (20) , రేవాడ కిరణ్ (20) లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.వీరు ఇద్దరు పెదబయలు మండల సమీప ఒడిశా ప్రాంతం నుంచి 3 కేజీ ల గంజాయి కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని, యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.



# చెరువులో ఆక్రమణలు కట్టడి చేస్తాం

- రంగసముద్రం ఆయకట్టు చైర్మన్
- చెరుకూరి వీర చెంద్రాయుడు





**కాశినాయన సెప్టెంబర్ 04 (నవభూమి):** రంగసముద్రంచెరువును భూ ఆక్రమణదారులనుండికాపాడు తామని రంగసముద్రం చెరువు నీటి సంఘంచైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు, తెలుగుదేశంపార్టీ జిల్లాకార్యదర్శి తిరిమాలశెట్టి సుబ్బారావు లు పేర్కొన్నారు. రంగసముద్రం చెరువు ఆక్రమణలనుతొలగించేందుకు చెరువు ట్రెంచింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ 2024డిసెంబర్16వతేదీన నీటిసంఘంచైర్మన్,గాఎన్నికయ్యానన్నారు. అయితే చెరువులో గతవైస్సార్సీపిపాలనలో నాయకులు యథేచ్ఛగా ఆక్రమించి బినామీ పేర్లతోపట్టాలుపుట్టించి పండ్లతోటలు, స్విమ్మింగ్. పూల్, రోడ్లు వేసి ఆయకట్టు క్రింద ఉన్న వ్యవసాయ పొలాలకు.నీళు పారకం లేక బీళ్లుగా పెట్టుకున్న పరిస్థితులు చూసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి ,లోకేష్, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూమంత్రి , అనగాని సత్యప్రసాద్ , కడప జిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డీఓ, తహశీల్దార్, తెలుగు దేశం పార్టీ బద్వేలు ఇంచార్జి రితీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కు అనేక పిర్యాదులు చేశామన్నారు. దీంతో కలెక్టర్ సూచనలతో ఆర్డీఓ అనేకపర్యాయా లు తనిఖీచేసి సర్వే చేయించి ఆక్రమణలు తొలగించేందుకు ఆదేశాలనుఇచ్చారన్నారు. వారిఆదేశాలుమేరకు చెరువుచుట్టూ ట్రెంచింగ్,కొట్టిస్తున్నామన్నారు.ఇంకా చెరువులో అక్రమంగా వేసుకు న్న విద్యుత్ లైన్లు విద్యుత్ అధికారులుతొలగించడలో నిర్లక్ష్యం వీడకపోవడంతో వారి ఆక్రమణలు తొలగించడం , కొంచెం ఆలస్యం అయింద న్నారు. అదేవిధంగా మల్లకతవ, పోరుమామిళ్ల పెద్ద చెరువునుండి నీళ్లు వచ్చే ప్రతి కాలువలోఆక్రమణలుతొలగించి, పుష్కలంగా నీటినిచెరువులోనింపి రైతుల బీడువారిన పొలాల్లో పచ్చనిపంటలతో కళకళలాడుతూ ఉండేలాచూస్తామన్నారు.చెరువు లో ఆక్రమణలు తొలగించడంతో పూర్తి సహాయ సహకారాలు అందిం చిన రితీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, బద్వేలుఆర్డీఓ, పోరు మామిళ్ల తహశీల్దా ర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### రైతులకు కొరత లేకుండా

# యూరియా అందుబాటులో ఉంచాలి



**బాపట్ల - నవభూమి :** రైతులకు కొరత లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలని ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సిఎస్ చెప్పారు. భూగర్భ జలమట్టం పెరగడానికి అధికారులు ప్రణాళికతో పనిచేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో బోర్లు వేయాలని ఆయన సూచించారు. వాటర్ బులిటన్ ప్రతినెల విడుదల చేయాలని ఆదేశించారు. పీఎం కుసుమ పథకం అమలు వేగంగా చేయాలన్నారు. సౌర విద్యుత్ వినియోగంలో యూనిట్ ల స్థాపన లో జాప్యం ఉండరాదని సూచించారు. డి డి ఆర్ సి సమావేశాలు ప్రతి త్రైమాసంలో ఒకసారి విధిగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందడమే లక్ష్యం అన్నారు. బాగా పనిచేస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను గుర్తించి, అందులో పని చేసే సిబ్బందికి అవార్డులు ఇవ్వాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు వేగంగా చేపట్టాలన్నారు. ఎక్కడ సమస్యలు రాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గోదాములు నిండితే సమీప ప్రాంతాల్లోని గోదాములకు పొగాకును తరలించాలని సూచించారు. యూరియా కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ చీఫ్ సెక్రటరీ విజయనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని మండలాల్లో రైతులకు చాలినంత యూరియా సిద్ధంగా ఉంచామన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. బ్లాక్ బర్లీ పొగాకును జిల్లాలో రూ.81 కోట్ల మేర కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.22 కోట్ల నగదును రైతులకు పంపిణీ చేశామన్నారు. పొగాకు కొనుగోలులో జిల్లాకు ఇచ్చిన లక్ష్యంలో 78 శాతం పురోగతి సాధించామన్నారు. కొనుగోలు వేగం చేశామన్నారు. నిల్వ చేయడానికి గోదాములను గుర్తించి, కొనుగోలు చేసిన పొగాకును తరలిస్తున్నామని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మహా న్యూస్ ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముద్రగడ భరత్‌కు

# మరోసారి పోలీస్‌శాఖ అభినందనలు



**దెందులూరు సెప్టెంబర్ 4 నవభూమి :** మన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారి ,ఇంటర్నేషనల్ టెక్నికల్ ఎక్స్పర్ట్ , గరుడ టెక్నికల్ సంస్థ అధినేత, మహా న్యూస్ ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముద్రగడ భరత్ కు మరోసారి పోలీస్ శాఖ అభినందనలు - గత 12ఏళ్లుగా ఎన్నో కేసుల్లో 1/- ప్రతిఫలం ఆశించకుండా, అన్యాయానికి గురైన వారికి అండగా ఉంటూ, కీలక కేసు విచారణల్లో టెక్నిక్నల్ సహకారం అందిస్తోన్న ముద్రగడ భరత్ కు మరోసారి అభినందనల వెల్లువ - ప్రత్యేక అభినందనలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఏలూరులో 2023లో జరిగిన రాష్ట్ర వ్యాప్త సంచలన ఘటన వివాహిత యాసిడ్ హత్య కేసు పునర్ విచారణలో సైతం టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో పోలీస్ శాఖకు సంపూర్ణ సాంకేతిక సహకారం అందించి, అదే విధంగా 1/- కూడా ఎలాంటి ఛార్జ్, ఫీజు వంటి ఏ ప్రతిఫలం ఆశించకుండా విచారణలో భాగం అయ్యి, రీ ట్రయల్ లో నిరవధికంగా దాదాపు రెండున్నర గంటల పాటు కోర్టులో డిఫెన్స్ వారి ప్రశ్నలు ఎదుర్కొనీ, సమర్థవంతంగా వాటన్నిటికీ సమాధానాలు ఇవ్వటంతో పాటు, టెక్నికల్ సాక్ష్యం ఎక్కడా కూడా బలహీనం కాకుండా తన బాధ్యత నిర్వర్తించి, డిఫెన్స్ తరపున వచ్చిన తప్పుడు టెక్నికల్ సాక్ష్యాలను సైతం కోర్టు ముందు అసత్యాలు గా నిరూపించటంలో తన పాత్ర పోషించి, అన్యాయానికి గురైన వారిపట్ల న్యాయం జరగటంలో, చట్టం నుంచి హంతకులు తప్పించుకు పోకుండా ఉండటంలో ఒక పౌరుడిగా తన వంతు కృషి, గత 12ఏళ్లుగా ఉందని, ఈరోజుల్లో లాగా సాంకేతిక విచారణ పూర్తిగా అందుబాటులోకి రాని 12ఏళ్ల క్రితం నుంచి గతంలో ఎన్నో కేసుల్లో తన సహకారం అందించి, అలాగే ఇకపై ఎప్పుడూ కూడా ఉంటుందని మరోసారి నిరూపించుకున్న టెక్నికల్ ఎక్స్పర్ట్ , గరుడ సంస్థ అధినేత ముద్రగడ భరత్ ను ఈరోజు పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు సత్కరించి అభినందనలు తెలిపారు...బాధితులకు న్యాయం చేయటం, నేరం చేసినవారు తప్పించుకోకుండా కట్టడి చేయటంలో తననుంచి ఎప్పుడూ ఎలాంటి సహకారం కావాలన్న తనూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ముద్రగడ భరత్ తెలిపారు.

# ఏపీపీఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి






**అనంతపురం,సెప్టెంబర్ 04 నవభూమి:** ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ %డ% అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ %డ% అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించిన పరీక్షలపై డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ %డ% అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ మరియు ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్‌లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల నియామకాలకు ఆఫ్-లైన్ మోడ్/%ూవీ=% ఆధారిత (ఆబ్జెక్టివ్ టైప్) స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ %డ% అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పరీక్షలు, మధ్యాహ్నం 03.00 నుండి సాయంత్రం 5.30 వరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 18 వెన్యూ కేంద్రాలలో నిర్వహించే పరీక్షలలో ఉదయం సెషన్ లో 7,221 మంది, మధ్యాహ్నం సెషన్ లో 1,314 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఈ పరీక్షల కోసం 18 మంది లైజన్ అధికారులుగా నియమించడం జరిగిందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి ఇబ్బందులకి తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఏ. వెంకటసుబ్బయ్య, సెక్షన్ ఆఫీసర్లు భోగేశ్వరి, పద్మప్రియ, లైజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆంధ్రేయ



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రేయ రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మందపాటి ఆంధ్రేయ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనమాల నాగరాజు, బడుగు నాగేశ్వరరావు వేమవరపు విజయ్, ఎలమంద, అడే వంశీ, చేజర్ల సతీష్, ఐనంపూడి షాలెం ,నాగరాజు, షాక వెంకట్రావు ముసలయ్య, పల్లం జీవన్ ,రామ సుబ్బారావు చినబాబు, అల్లం గోపి రమేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఐసిడిఎస్‌బి ప్రాజెక్టులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అనంతపురం సెప్టెంబర్ 04 నవభూమి:** అనంతపురం అర్బన్ ప్రాజెక్టులో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ముందుగానే జరపడం జరిగింది .అమ్మబడి తొలి బడి పేద వర్గాలకు చెందిన పిల్లలు తొలి అక్షరము నేర్చుకునేది మన అంగన్వాడి కేంద్రాల్లోనే అడుగులు రాని మాటలు సరిగ్గా రాని పిల్లలను అమ్మలా ఒడిలో కూర్చోబెట్టుకొని అమ్మ ప్రేమను రంగరించి అక్షరాలు దిద్దించే తొలి నడతను నేర్పేది అంగన్వాడి టీచర్ అమ్మలే. ఇలా ప్రతి శిశువు తొలి అక్షర అభ్యాస గురువులు అంగన్వాడి టీచర్లు. పిల్లల బంగారు భవిష్యత్తుకు తొలి అడుగులు అంగన్వాడి కేంద్రం నుంచే మొదలు రేపు సెలవు దినం కావడంతో ముందుగానే టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సిడిపిఓ అనురాధ .అంగన్వాడీ టీచర్ నుంచి సూపర్వైజర్ సూపర్వైజర్ నుంచి సిడిపిఓగా అయినా అనురాధ అంగన్వాడి టీచర్లకు ఆదర్శమని అంగన్వాడి టీచర్లు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సురక్ష వెహికల్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థుల్లో చైతన్యం




**అనంతపురం సెప్టెంబర్ 04 నవభూమి:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు విడపనకల్లు మండలం పాల్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈరోజు సైబర్ నేరాలు- అనర్థాలపై పోలీసులు అవగాహన చేపట్టారు. "సురక్ష" ఎల్ఈడి డిస్ప్లే బొలేరో వాహనాన్ని ఆయా గ్రామాలు పాఠశాలలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజలు/ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, %ూూఖ% ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

## వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం

**బాపట్ల - నవభూమి :**బాపట్ల పట్టణంలోని 32వ వార్డు పడమర సత్రం యాదవపాలెం వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 32 వ వార్డు పడమర సత్రం యాదవపాలెంలోని యూత్ కమిటీ నర్రా వెంకట్రావు, నక్కల గోపి, సాయంత్రం నాలుగు గంటలకు మేళ తాళాలు, తప్పెట్లు, కోలాటాలతో కోలాహలంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొని భక్తులను గణనాధుని ఆశీస్సులు ఉంటాయని నర్రా వెంకట్రావు, నక్క గోపీలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిని బోయిన ఫణి కుమార్, సర్ణాల శ్రీను, చిమట వెంకటస్వామి, పులి వెంకటేశ్వర్లు, ఊస.వెంకటేశ్వర్లు, ఊసా బుజ్జి, తాడిపోయిన ప్రసాద్ , యూత్ కమిటీ నర్రా వెంకట్రావు, నక్కల గోపి ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



